## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:155 | సోమవారం డిసెంబర్ 29 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం:

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



నరసాపురం: విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఆమె పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని నిర్మలా సీతారామన్ కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకెళ్తూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ నిర్వహించిన 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని నిర్మలా సీతారామన్, ఇతర నేతలు, అధికారులు వీక్షించారు.

- **విద్యే కీలకం:** అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని, యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.
- **మౌలిక సదుపాయాల కల్పన:** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంక ఉన్నత పాఠశాలలో రూ. 18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్‌లను ఆమె ప్రారంభించారు. వీటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహకారం అందించింది.
- **తీరప్రాంత యువతకు సూచన:** తీరప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి సేవ చేయాలని కోరారు. తీరప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# 2025లో భారత్

## గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ



'మన్‌కీ బాత్' కార్యక్రమం 129వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం గర్వించదగిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని.. దేశ భద్రతపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని పేర్కొన్నారు. పేజి 2లో

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. పేజి 2లో

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం



2లో

అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు.

# సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్



- దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అయోధ్య
- అయోధ్యలో శ్రీరామచంద్రుణ్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందన్నారు. పేజి 2లో

## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి



భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మిగతాది 2లో

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన



మిగతాది 2లో

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక



హైదరాబాద్: అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని.. పేజి 2లో

## జీహెచ్ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!




2లో

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు



హైదరాబాద్: శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే.. కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు నిర్వహించిందన్నారు. పేజి 2లో

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి



2లో

## ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం



2లో

## ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ కు పితృవియోగం

**పరామర్శించిన ములకనూరు సుధాకర్ నర్సింగ్ హోమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్,**




ఎల్కతుర్తి డిసెంబర్ 27 (జనసముద్రం)
డాక్టర్ తిప్పాని సుధాకర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్,బి.ఆర్.ఎస్ మండల నాయకులు జూపాక జడ్సన్
ఇంద్ర నగర్ గ్రామ నాయకులుసందెల నరేష్ కడారి సందీప్ దాసరపు రాజమౌళి,సాతూరి ఐలయ్య,అంబాల.జయంత్ కుమార్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## పురుగులు పడి నరకయాతన పడుతున్న అనాధ వృద్ధుడు: ఆసుపత్రికి తరలింపు



జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 28:-
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి జ్యోతి సినిమా థియేటర్ ఎదురుగా, నడవలేని స్థితిలో పురుగులు పట్టి ఉన్న ఓ అనాధ వృద్ధుడిని స్థానికులు శనివారం రాత్రి గుర్తించారు. 108 సాయంతో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హనుమంతు అనే (70) ఏళ్ళ వృద్ధుడిని మూడు రోజుల క్రితం అర్ధరాత్రిలో తీసుకొచ్చి, స్థానిక అవెన్యూ రోడ్డులోని, జ్యోతి సినిమా థియేటర్ ఎదుట రోడ్డు పక్కన పడేసి వెళ్లారు. నడవలేని స్థితిలో ఉన్న ఆ వృద్ధుడు అప్పటికే పురుగులు పట్టి దుర్వాసన వస్తూ ఉన్నాడు. మూడు రోజులుగా రాత్రుల్లో చలికి వణుకుతూ, పగలంతా ఎండకు ఎండుతూ ఉన్న వృద్ధున్ని స్థానికులు గుర్తించారు. వెంటనే 108 సాయంతో స్థానిక జిల్లా అస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. రోగికి అటెండర్లు లేక పోతే ఈ ఆస్పత్రే ఆ వృద్ధుడికి నరక కుపంగా మారి ఆనాధగానే ప్రాణాలు వదలాల్సి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9
లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.
దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి
రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని కోరుతూ రాయచోటిలో ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. పట్టణంలోని నేతాజీ కూడలిలో కర్నూలు -చిత్తూరు జాతీయ రహదారిపై బైఠాయించి రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి.. 'మదనపల్లె వద్దు%-%రాయచోటి ముద్దు' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార, విద్యాసంస్థల సంఘాలు, యువత పెద్ద ఎత్తున రహదారుల పైకి వచ్చి ఆందోళన కొనసాగించారు. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ పాటించారు. రాయచోటి అభివృద్ధి చెందుతున్న సమయంలో జిల్లా కేంద్రాన్ని తొలగించి మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

## జీహెచ్‌ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ పునర్విభజన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్లలోనూ మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. మూడు కమిషనరేట్లను 12 జోన్‌లుగా విభజించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో 6, సైబరాబాద్‌లో 3, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3 జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ కమిషనరేట్‌లో శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్‌లు కలిసే అవకాశముంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం దాని పరిధిలోకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

### ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రహ్లాద్ వెల్లేల పేరుతో రవి.. పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. అతను తన రూమ్‌మేట్ అని గతంలో పోలీసు విచారణ సందర్భంగా చెప్పాడు. దీంతో బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించిన పోలీసులు.. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే అతన్ని విచారించారు. "ఇమంది రవి ఎవరో నాకు తెలియదు. నా పేరుతో రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్టు తెలిసి షాక్ అయ్యా" అని ప్రహ్లాద్ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం అతను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లు ఇమంది రవి దొంగిలించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. రేపటితో ఇమంది రవి పోలీసు కస్టడీ ముగియనుంది.

## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

మొదటి పేజీ తరువాయి
భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు.
ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగి ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఎక్కువ సీట్లు రాలేదని చెప్పారు. ఆ పార్టీ హయాంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సహకారంతోనే భాజపాకు 8 స్థానాలు వచ్చాయని చెప్పారు. ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. రాహుల్ ప్రధాని అవుతారన్నారు. రాహుల్ ప్రధాని కాగానే ఉపాధి హామీకి మళ్లీ గాంధీజీ పేరు పెడతామని చెప్పారు.

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి
"సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. మేం ఇచ్చిన అజెండాను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. సభను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది. ఎన్ని రోజులైనా సభ నడుపుతామని.. చివరికి ఒక్క రోజుతో ముగిస్తారు. కనీసం 15రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారు. రెండేళ్లు దాటినా.. అసెంబ్లీలో ఒక్క హౌస్ కమిటీ వేయలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# 2025లో భారత్

## గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి
క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోదీ పేర్కొన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని.. మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుందన్నారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ప్రశంసించారు.
ఆరెస్సెస్‌కు దిగ్విజయ్ సింగ్ ప్రశంసలు
కోట్ల మంది పాల్గొన్న మహా కుంభమేళా ను భారత్ దిగ్విజయంగా నిర్వహించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచిందని మోదీ పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు, ఇతర విషయాలను గుర్తు చేసుకున్నారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో, సామరస్యంగా ఉన్నారో అదే విధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.
మోదీ నోట నరసాపురం లేస్ క్రాఫ్ట్ మాట..
మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి ప్రస్తావించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం నాబార్డ్‌తో కలిసి లేస్ క్రాఫ్ట్ కళాకారులకు కొత్త డిజైన్లు, నైపుణ్యాలు నేర్పిస్తోందని.. ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వ మద్దతుతో నరసాపురం ప్రజలు ఈ కళకు కొత్త హంగులను చేర్చి ముందుకు తీసుకెళు న్నారని ప్రశంసించారు. లక్షలమంది మహిళలు ఉపాధి పొందుతున్న ఈ కళకు జీఐ గుర్తింపు కూడా ఉందన్నారు.

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం

మొదటి పేజీ తరువాయి
దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ఆమె బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్ జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము (%ణతీశీబజూఖుఅ వీబతీఎబ%) ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
తిరుమల: అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులు వచ్చినపుడు ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.
తితిదే, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని బీఆర్ నాయుడు తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక

మొదటి పేజీ తరువాయి
అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీటుగా బదులిచ్చారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. దీంతో.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి
కల్హేర్: ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మాణిక్‌నాయక్ తండాలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం కడపల్ విఠల్‌నాయక్ తండాకు చెందిన వడితే కావేరి (23), నిజాంపేట్ మండలంలోని మాణిక్ నాయక్ తండాకు చెందిన సభావత్ శ్రీకాంత్ ప్రేమించుకున్నారు. ఈ విషయాన్ని ఇరువురూ తమ కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. తమకు వివాహం జరిపించాలని కోరారు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో సొంత గ్రామాలను వీడి హైదరాబాద్ వెళ్లి ఎల్బీనగర్‌లో సహజీవనం ప్రారంభించారు. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో వడితే కావేరి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.
ప్రియుడే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శనివారం రాత్రి ఇంటికి తీసుకువెళ్లే క్రమంలో శ్రీకాంత్ ఇంటి ముందు ఉంచి యువతి బంధువులు ఆందోళన చేపట్టారు. యువతి, యువకుడి కుటుంబాల మధ్య రాజీ కుదిర్చేందుకు పెద్ద మనుషులు యత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో కల్హేర్ పోలీసులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయొద్దు...

●ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే తగిన గుణపాఠం తప్పదు...

●వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిక

**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28**



అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విడదీయొద్దు, రద్దు చేయొద్దు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల ఆకాంక్షలు, భావోద్వేగాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారెవరైనా చరిత్ర హీనులవుతారన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను మొదట విభజించి, ఇప్పుడు పూర్తిగా రద్దు చేయాలనే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమైన ఆలోచనగా ఆయన అభివర్ణించారు. 17 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతానికి ఏ చిన్నపాటి మేలు చేయలేదని, అలాంటి వ్యక్తి ఇప్పుడు సాధించుకున్న జిల్లాకే మంగళం పాడాలని చూస్తుండటం అన్యాయ మన్నారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యధాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంతానికి అభివృద్ధి జరిగిందంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనూ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనూ మాత్రమేనని స్పష్టం చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడిన అనతి కాలంలోనే రాయచోటి పట్టణం గణనీయం గా అభివృద్ధి చెందిందని, మూడవ గ్రేడ్ మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని గుర్తు చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సౌకర్యవంత మైన భవనాలును అనతి కాలంలోనే సమకూర్చడంతో అటు ప్రజలకు,ఇటు పనిచేసే అధికారులకు, సిబ్బందికి ఆ భవనాలు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలో మంచి జరుగుతున్న దశలో రాజకీయ కక్షలు, దురుద్దేశాలతో జిల్లా కేంద్రాన్ని లేకుండా చేయాలను కోవడం , జరిగిన మంచిని విచ్ఛిన్నం చేస్తుండడం ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందన్నారు. ఈ నిర్ణయాలతో తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని ఆయన హెచ్చరించారు. 2022 ఏప్రిల్ 4 న ఏర్పడిన అన్నమయ్య జిల్లా ను యధాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక ప్రక్క గూడూరు వాళ్ళు రాజకీయ పరంగా ఒత్తిడి చేసి, వాళ్ళ కోరికను నెరవేర్చు కున్నారన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వాళ్ళ సౌలభ్యంగా, అనుకూలంగా చేసుకోగలి గారన్నారు. రాయచోటి ప్రజల మనోభావాలను, ఆకాంక్షలును పూర్తిగా విస్మరించడం ఘోర అన్యాయమన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లె, సుండుపల్లె మండలాలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో చేర్చి, ఆ ప్రాంతాలను కడప జిల్లాలో చేర్చారన్నారు. వాటికి ఆనుకుని ఉన్న రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లెకు కలపడం చూస్తే పాలకులకు కనీస విచక్షణ కూడా లేదనిపిస్తోందని, రాజకీయ కక్షతో చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ కొంతమంది డ్రామాలు ఆడుచున్నారన్నారు. జిల్లా విచ్ఛిన్నానికి వ్యతిరేకంగా మాట్లాడిన బీసీ నాయకులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంపై దాడేనని, వీటన్నింటినీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. మంచితనంతో , కష్టంతో, ఓపికతో రాయచోటి ప్రాంతంలో తాము ఎన్నో మంచి పనులు , అభివృద్ధి పనులు సాధించామని, కానీ ఈ రోజు వాటిని విధ్వంసం చేస్తున్నారని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ డ్రామాలతో నిజాన్ని దాచలేరని, అవసరమైతే పోరాటాలను మరింత ఉధృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆ రోజు రాష్ట్రాన్ని మూడు రాజధానులు చేస్తామంటే ఎన్నో మాట్లాడిన మీరు ఈ రోజు ప్రజల కళ్లముందే అన్నమయ్య జిల్లాను విచ్ఛిన్నం చేస్తుండడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీషర్ల పాలన నుంచి కూడా 1800 సంవత్సరంలో ఏర్పడిన జిల్లాలు ఎక్కడా రద్దు కాలేదని , అన్నమయ్య జిల్లా విచ్ఛిన్నం పై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర మనోవేదనకు, వర్ణించలేని బాధకు గురి చేస్తోందన్నారు. జిల్లాల పునర్విభజనపై ఆదివారమే నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో, మరోసారి గట్టిగా ప్రశ్నిస్తున్నామని చెప్పారు. 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన అన్నమయ్య జిల్లాను యధాతథంగా కొనసాగించాల్సిందే అని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అన్నమయ్య జిల్లాను యధాతధంగా ఉంచండి-

●రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,డిసెంబర్ 28:**





అన్నమయ్య జిల్లాను మూడు ముక్కలుగా చేస్తూ మూడు జిల్లాల్లో కలపడం అన్నమయ్య జిల్లా ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించిందని, దయవుంచి అన్నమయ్య జిల్లాను విడగొట్టకుండా యధాతథంగా ఉంచాలని.. రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, తెలుగుదేశం పార్టీసీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య ఉన్నాం కిరణ్ స్వామి రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఒంటిమిట్ట హరిత హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని కోడూరును తిరుపతి జిల్లాల్లోనూ రాజంపేట కడప జిల్లాలోనూ రాయచోటిని మదనపల్లి జిల్లాలోనూ కలుపుతారంటూ వచ్చిన వార్తలు అన్నమయ్య జిల్లాలో తీవ్ర ఆందోళన రేకెత్తించే విధంగా తయారయింది అన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న రాయచోటి రాజంపేట కోడూరు నియోజకవర్గాలను యధాతధంగా ఉంచకపోతే గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన తప్పిదమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా చేసినట్లు అవుతుందని అన్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఉన్న నాలుగు నియోజవర్గాలను మదనపల్లి కేంద్రంగా జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం, నేడు తిరిగి ప్రజల విజ్ఞప్తి మేరకు అన్నమయ్య జిల్లా పరిధిలో మిగిలిన మూడు నియోజవర్గాలను కడప తిరుపతి మదనపల్లి జిల్లాలలో కలుపుతూ తీసుకున్న నిర్ణయం చాలా దారుణమైందని కోమరా వెంకట నరసయ్య అన్నారు. ప్రజాస్పందనలు మేరకు విభజనలు జరగాలి కానీ అడ్డదిడ్డంగా విభజనలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. కాగా రాయచోటి నియోజకవర్గం మదనపల్లి జిల్లాలో కలుపుతారంటూ వచ్చిన వార్త ల పైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను రాజంపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న జేఏసీల లో చొరబడిన కొందరు ఎంపీమిథున్ రెడ్డి తొత్తులు మంత్రి మండిపల్లెపై విద్వేషం రేకెత్తించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి చర్యలు మానకపోతే తీవ్రమైన ప్రతిఘటన వారు ఎదుర్కోక తప్పదని కొమరా వెంకట నరసయ్య హెచ్చరించారు. ఎవరి నియోజవర్గ ప్రయోజనాల కోసం వారు పోరాడుతుంటే మధ్యలో మిథున్ రెడ్డి తొత్తులు జేఏసీ ముసుగులో ఆందోళన కలిగించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటి వ్యాఖ్యాలను కట్టుబెట్టాలని వినే పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రజా అదృష్టం మేరకు సుపరిపాలన అందించే విధంగా అన్నమయ్య జిల్లాను యధాతధంగా ఉంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేస్తున్నామని కొమరా వెంకట నర్సయ్య పేర్కొనడం ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిల్లి ఈశ్వరయ్య, వాణిజ్య విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి ఉన్నం కిరణ్ స్వామి, సీనియర్ నాయకులు పల్కూర్ దత్తాత్రేయ, రాచపల్లి దేశం నాయకుడు మౌలాలి, శ్రీనివాస్ రెడ్డి పసుపులేటి మల్లికార్జున, సంఘం డైరెక్టర్ గుర్రంకొండ శ్రీనివాసులు రేవెల్ల ముని శంకర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

# త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారం

●ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవా సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు

**అక్కన్నపేట డిసెంబర్ 28 (జనసముద్రం)**





త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ 101 గ్రంథాల ప్రచారాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల పరిధిలో ఆదివారం ఇంటింటా త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచార వాహనం ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం, అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, రామస్వామి, కుమారస్వామి, వంశీకృష్ణ, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, రాధిక, ఆశ్రిత, శ్రీదేవి, నక్షత్ర, అద్వితీయ, ప్రచారంలో పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న వడ్రంగి వృత్తి కళకు జీవం పోస్తున్న నాగుల మల్యాల వెంకటరాజం



- బెడ్ కం కుర్చీ తయారు చివరి దశలో
- చెక్కతో వివిధ వస్తువులు తయారీ
- కట్టెతో కళాఖండాల తయారీ

**జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 28 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పూర్వకాలంలో గ్రామాల్లో చాలా వరకు వడ్రంగి లేనిదే గృహ నిర్మాణాలు జరిగేవి కావు వ్యవసాయ వస్తువులతో సహా ఎలాంటి పనిముట్లు అయినా గృహ నిర్మాణాలకైనా అవసరమయ్యే వ్యక్తి వడ్రంగి అలాంటి వడ్రంగి చేసే పనిముట్ల ద్వారా వ్యవసాయం గృహ నిర్మాణాలు ఇతర చాలా రకాల వస్తువులు తయారీ అనేది జరిగేది. నిత్యజీవితంలో అలాంటి వస్తువుల ద్వారా జీవనశైలి జరిగేది. నాడు ఈ వడ్రంగి వృత్తిని నమ్ముకొని గ్రామాల్లో చాలా కుటుంబాలు జీవనం సాగించేవి. నేడు క్రమ క్రమంగా రాను రాను ఈ వృత్తి కనుమరుగవుతున్న పరిస్థితులు గ్రామాల్లో కనిపిస్తున్నాయి. అందుకు కారణం రెడీమేడ్ గా తయారై షాపుల్లోకి వస్తున్న వస్తువుల కారణంగా అంతే కాకుండా మారిన జీవనశైలి పెరిగిన ఖర్చుల కారణంగా ఆదాయ మార్గాల కొరకు ఇతర పనులు చేస్తూ వలస వెళ్లడం వలన గ్రామాల్లో వడ్రంగి వృత్తికి ఆదరణ కరువైంది. ఇలాంటి వడ్రంగి వృత్తిలో సుమారుగా 40 - 50 సంవత్సరాలుగా వడ్రంగి వృత్తిని నమ్ముకొని వడ్రంగి వృత్తి కళను భవిష్యత్తు తరాలకు చూపిస్తున్న వ్యక్తి నాగుల మల్యాల వెంకటేశం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ గ్రామ ప్రజలకు అన్ని రకాల వస్తువులను సృజనాత్మకతతో తయారు చేస్తూ ప్రజలను అబ్బురపరుస్తుంటాడు. అసలు ప్రస్తుతం ఇప్పుడు గ్రామాల్లోనే వడ్రంగి వృత్తిపై ఆధారపడే వారు లేని సమయంలో రంగాపూర్ గ్రామ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో చుట్టుపక్కల మండలాల్లోకి వెళ్లి వడ్రంగికి సంబంధించిన అన్ని రకాల పనులను చేసి వస్తాడు. ఇప్పుడు తయారు చేసిన ఫోటోలో కనిపిస్తున్న వస్తువు ఏంటంటే బెడ్ కమ్ కుర్చీ యూట్యూబ్ వీడియోలో చూసిన మాదిరిగా పడుకునేటప్పుడు బెడ్ లాగా కూర్చునేటప్పుడు కుర్చీ గా సమయాన్ని బట్టి మడిచి పెట్టే విధంగా టీవీలలో యూట్యూబ్లలో మనం చూసే ఉంటాం. అలాంటి బెడ్ కం కుర్చీ ని చెక్కలతో తయారు చేస్తున్నారు. ఈ వస్తువుపై రంగాపూర్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ వడ్రంగి వృత్తిలో మనిషి నిత్య జీవితంలో పనికివచ్చే కొత్త కొత్తగా వస్తువులు తయారు చేయడంలో నాగుల మల్యాల వెంకటేశం తర్వాతనే ఎవరైనా అంటూ గ్రామస్తులు చమత్కరిస్తున్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

**చొప్పదండి నియోజకవర్గంలో ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాము**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర ప్రజా కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే .. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లింగాల లింగయ్య, ఉపసర్పంచ్ నల్ల హన్మంతు, వార్డు మెంబర్లు ఆదివారం ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. చొప్పదని నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, తోట సంధ్య, కరీం, మ్యాక వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుడి పేరు తొలగింపు అవమానకరం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- మహాత్మా గాంధీ పేరుని తొలగిస్తే ఉద్యమం తప్పదు.
- ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన తెలిపిన ఎమ్మెల్యే.

**పినపాక, డిసెంబర్ 28,జన సముద్రం న్యూస్.**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిస్తే మరో ఉద్యమం తప్పదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో గాంధీ బొమ్మలు చేతపట్టుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపై కూర్చొని ఎమ్మెల్యే నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మహాత్మా గాంధీ పేరు దేశానికి గర్వకారణమని, అలాంటి మహానుభావుడి పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి అవమానమని, గాంధీ పేరు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కడికక్కడ ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ లు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో బయ్యారం క్రీడాకారుడి ప్రతిభ.

**పినపాక, డిసెంబర్ 28,జన సముద్రం న్యూస్.**




కరీంనగర్‌లో ఆదివారం జరుగుతున్న 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలులో పినపాక మండలం, బయ్యారం గ్రామానికి చెందిన చెందిన క్రీడాకారుడు మారంరెడ్డి రవి విశేష ప్రతిభను చాటారు.పురుషుల 400 మీటర్ల పరుగు పందెంలో రాణించిన మారంరెడ్డి రవి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విజయం సాధించడం ద్వారా బయ్యారం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు.

ఈ సందర్భంగా క్రీడాభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు మారంరెడ్డి రవిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రమ, పట్టుదలతో సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు.

# విద్యకు పేదరికం అడ్డురాదు.

●ప్రతిభనే జీవితంలో వున్నతస్థాయికి రాణింపుతో సాధ్యం.

●మా గురువులకు సలహ, సూచనలు మేరకు ప్రత్యేక కృతజ్ఞతలు.

●సీనియర్ జర్నలిస్ట్ కోదండ రాముడు సూచనలు ఆచరణలో ఆచారించిన విద్యార్థి.





**కుందుర్పి డిసెంబర్ 28 జనసముద్రం న్యూస్**

విద్యతోనే సమాజంలో గౌరవం గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులకు విద్య ద్వారా క్రమశిక్షణ ,పట్టుదల ,ప్రతిభ ఈ మూడింటిని అధిగమించేలా కనబరిచేలా రాణిస్తే ఉన్నత స్థాయి చేరుకోవడం సాధ్యమని ,సీనియర్ జర్నలిస్ట్ బి,కోదండ రాముడు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి చెందిన జి, ఆనంద్ కుమార్ డిగ్రీ పరీక్షలును రాయ కుండా గైర్హజయ్యారు. ఈ విద్యార్థి కుందుర్పి ఋషి సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. తద్వారా ఈ విద్యార్థి తన తండ్రి విద్యార్థికి చిన్న వయస్సు తోనే అనారోగ్యంతో తనువు చలించాడు. మా అమ్మ నాన్నలకు ఓ కుమారుడు, కుమార్తె ఇద్దరు పిల్లలు కలరు. దీంతో తమ కుటుంబం పేదరికం భారిన పడింది. ఈ క్రమంలోనే కళాశాల ఫిజును కూడా చెల్లించలేని స్థోమతలేని దీనస్థితిలో నెలకొంది. ఫలితంగా తాను మూడవ సెమిస్టర్ కొనసాగుతున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరు కాకుండా గైర్హాజరయ్యారు. కారణం ఏమి అనగా తాను కళాశాల ఫీజు 5,000 రూపాయలును చెల్లించాల్సి ఉండగా తాను ఆ ఫీజును చెల్లించలేదని వెంటనే తన పేదరికాన్ని గుర్తించిన కళాశాల ప్రిన్సిపల్ స్వచ్ఛందంగా తన ఫీజు తనే చెల్లించాను అని ,నేవు పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. కానీ కళాశాలకు ఫీజు చెల్లించలేదు అనే నేపథ్యంలో తన అంతరాత్మ ఒప్పుకోలేక తాను పరీక్షలకు హాజరు కాకుండా దూరమయ్యాను. ఇలాంటి తరుణంలో కళాశాల ప్రిన్సిపాల్ టి, అరుణ, సీనియర్ జర్నలిస్ట్ కోదండ రాముడు,లు తన చరవాణికి ఫోన్ చేసి నీవు పరీక్షలకు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. నీకు బంగారు భవిష్యత్తు ఉంది , నీవు సక్రమంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటావని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డు రాదని ఈ విద్యుతోనే అత్యంత ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయి చేరేలా విజయం నీ ముంగిటికీ సాధ్యం అని ఆ దిశగా నీవు ముందుకు పయనించాలని నీతి బోధ చేశారు. నేను పేదరికం మూలంగా ఫీజు చెల్లించలేని సమయంలో విద్యకు దూరం కావాలని నిర్ణయించుకున్నాను. కానీ నాకు ఇరువురు గురువులు పెద్ద మనసుతో నేవు పరీక్షలకు దూరం కాకుండా పరీక్షలు రాసేలా కొనసాగించాలని సూచించడం పట్ల వారికి నా ప్రత్యేక ధన్యవాదములు తెలిపాను. విద్యార్థులు కళాశాల ఫీజులు చెల్లించకపోతే పరీక్షల సమయంలో విద్యార్థి పరీక్షలో రాయడానికి హాల్ టికెట్ ఇవ్వరు. కానీ ఈ విషయంలో ప్రిన్సిపాల్ మేడం వారితో సీనియర్ జర్నలిస్టు మాట్లాడి విద్యార్థికి హాల్ టికెట్ ఇప్పించి పరీక్షలు క్రమం తప్పకుండా రాసి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. మా గురువులైన ప్రిన్సిపాల్ మేడం సీనియర్ జర్నలిస్టులకు వీర సహాయం చేసిన సేవను నా జీవితంలో ఎన్నటికీ మరిచిపోనని స్మరించుకున్నారు.

# ఆత్మీయ సహకారమే మానవత లక్ష్యం

●వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 28**

ఆత్మీయ సహకారమే మానవత లక్ష్యం అని మానవత వ్యవస్థాపకులు ,కేంద్రకమిటీ సభ్యులు నిమ్మనపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం లక్కిరెడ్డిపల్లి నలంద విద్యానికేతన్ హైస్కూల్ లో నెలవారీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత చేస్తున్న కార్యక్రమాల్లో అతిప్రదానమైనది ఆత్మీయసహకారమని,దీనివల్ల సమాజంలో ప్రతి ఒక్కరు ఆత్మస్థైర్యంగా జీవించవచ్చని ,ఆపదసమయంలో మాకు మానవత అండగా నిలుస్తోందన్న నమ్మకం ప్రజల్లో శాశ్వతంగా గుర్తుండిపోతుందని తెలియచేశారు.ముఖ్యంగా పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడమే కాకుండా నైతిక విలువలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని,ఆయన ఉద్భోధించారు.ఈ నెలాఖరు లోపల సభ్యత్వ నమోదు పూర్తి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు టి.ఉమాపతిరెడ్డి,చైర్మన్ ఏ.ఎస్.బాలసుబ్రమణ్యం,కేంద్రకమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్,ముఖ్య అతిధి సి.ఈ.ఓ వెంకటసుబ్బయ్య,,బ్రహ్మానందరెడ్డి,వెంకట్రామిరెడ్డి,జిల్లా సెక్రటరీ శివయ్య,మానవతసభ్యులు పక్కీరయ్య,రమణారావు,ఉపాధ్యాయులు రామాంజులు, రవి శంకర్,సాయిచరణ్,శ్రీనివాసులు,నల్లబెల్లి.శ్రీనివాసులు,విశ్వనాథ్,ఆర్.యం.పి.వైద్యులు రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

●జెండా ఆవిష్కరించిన ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి



**ఎల్కతుర్తి డిసెంబర్28(జనసముద్రం)**

భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ..

దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధానాలు దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఉన్నత విద్యా సంస్థలు, ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రముఖ వైద్య సంస్థల ఏర్పాటు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులకు మేలు చేసే విధానాలు, పేదలకు ఇళ్ల పథకాలు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు, విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలిచిందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు,బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, దండపల్లి సర్పంచ్ సంపత్, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ బక్కి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్,బావుపేట గ్రామ అధ్యక్షులు లింగమూర్తి, మార్కెట్ డైరెక్టర్ బాబురావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల కుమారస్వామి, పాక రమేష్, డాక్టర్ రమేష్ బాబు, రంజిత్ రెడ్డి, సుమన్, బీమ్ రాజ్, నితిన్, ప్రదీప్,యాదగిరి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలరించిన గోవిందుడి భజన

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 30**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి**



మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో ఉన్న రామాలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భజన కార్యక్రమం వైభవంగా జరిగింది. మొదట దేవాలయంలో అర్చకులు పూజలు చేశారు. తిరుపావై సేవా కాలం చదివారు. సాయంకాలం సీతా లక్ష్మణ సమేతుడై రామచంద్రస్వామి మహా మండపంలో శేష వాహనంపై అదిస్టింపజేశారు.షోడశ ఉపచారాలను అర్చకులు జరిపారు. హుజూర్నగర్ కు చెందిన గీతా గోవిందంభజన మండలి సభ్యులు ఆలపించిన కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నాగలక్ష్మి పాడిన రానీ కారణమేమి రా పాట వీనులు విందుగా సాగింది. గాయకులు గోవిందు, నరసింహ పాడిన పాటలు ఆద్యంతం భక్తి పారవశ్య%శీ%తో సాగాయి. ఇట్టి కార్యక్రమంలో భజన మండలి సభ్యులు గోవిందు, సరోజిని, నాగలక్ష్మి, కోటమ్మ, లక్ష్మీ, కవిత, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, నాగరాజు స్థానిక భక్తులు వీరస్వామి, రాజ్యం, సైదులు, వెంకన్న, ఇంకా చిన్నారులు పాల్గొన్నారు. చివరిగా అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో గాయకులను సన్మానించారు.

# తర్నికల్ గ్రామంలోని కుక్క కాటుకు గురై మృతిచెందిన అవంతిక



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28**

కల్వకుర్తి మండలం లోని తర్నికల్ గ్రామానికి చెందిన బచ్చలకూర రమేష్ పెద్ద కుమార్తె అవంతిక కుకుక్క కాటుకు గురైంది వాళ్ల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తర్నికల్ పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు యువకులు సహకారంతో ఆర్థిక సహాయం 12600/ చేయడం జరిగింది

# బలభద్రపురం ఎస్సీ పేటలో ఘనంగా యూత్ క్రిస్మస్



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:28**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలో బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం ఎస్సీ పేటలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ను డాక్టర్ రెవరెండ్ ఎం. ఆశీర్వాదం గారు యూత్ సభ్యులతో కలిసి కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో కేండిల్ సర్వీస్, చిన్నారుల క్రిస్మస్ కంఠస్థ వాక్యాలు, క్రిస్మస్ డాన్స్లు, క్రైస్తవ నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్రదర్ క్రిష్ ఉదయ్ టీం సంగీత సేవలు అందించగా, డాక్టర్ రెవరెండ్ ఎం. ఆశీర్వాదం గారు క్రిస్మస్ సందేశం అందించారు.

ఈ కార్యక్రమంలో రెవరెండ్ విజయకుమార్ గారు, పాస్టర్ అగస్టీన్ గారు, పాస్టర్ ప్రసాద్ గారు, సబితా జాన్ గారు, బ్రదర్ నవీన్ పాల్, సర్పంచ్ బుంగ రామారావు తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే ఎస్సీ పేట పెద్దలు ఉండ్రాసపు సుబ్బారావు, కొల్లి పండు, నేదూరి అబ్బులు, డోకుబుర్ర పండు, పలివెల యోహాను, పెనుమిచ్చ రాజారత్నం, డోకుబుర్ర సుబ్బారావు, నేదూరి చిన్న, అయినవిల్లి శేఖర్ బాబు, చాపల సతీష్ కుమార్, బుంగ వెంకటేష్, ఉండ్రాసపు గంగరాజు, గండ్రాల మణికుమార్, అయినవిల్లి ప్రసాద్తో పాటు యూత్ సభ్యులు, క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తోళక్క వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 27 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని 11వ రోజు ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు శనివారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పిండేటి చిన్నమ్మాయి కి నివాళి అర్పించి, ఆర్థిక సహాయం అందజేసిన టీడీపీ నాయకులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 28**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 6వ వార్డు, పిడబ్ల్యూడి కాలనీ, సుద్దగుంతల లో ఆదివారం తెల్లవారుజామున పిండేటి చిన్నమ్మాయి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల టీడీపీ నాయకులు ఆమె భౌతికదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పి మట్టి ఖర్చులు నిమిత్తం ?10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. మీకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శశి భూషణ్ రెడ్డి,బోయ వెంకటరామిరెడ్డి, భూసాని వేణు, గాజుల గణేష్ , చంటి, రాముడు,శివా నాగరాజు, పిరవలి, చల్లా రాజారత్నం పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజం వెంకట శివ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేసిన సీపిఐ పార్టీ నాయకులు

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, డిసెంబర్ 28**



13వ అదనపు పల్నాడు జిల్లా సెషన్స్ కోర్టు, నరసరావుపేట, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన గంజం వెంకట శివప్రసాద్ (జీవిఎస్ ప్రసాద్) మాజీ ఏఐఎస్ఎఫ్ లీడర్ కి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా పార్టీ కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నాయకులు కోయి శ్రీను అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# రణరంగంగా మారిన రైల్వే కోడూరులో... "భూవివాదాలు" ..!!

●దాదాపుగా అగ్ర కులస్తులు 90 సం,, ముందుకొన్న భూముల్ని..!! ఇవి మా పూర్వీకులువి అంటూ అడ్డుపడ్డ కోడూరు అరుంధతి వాడ కొన్ని కుటుంబాలు..!!

●సిఐ విశ్వనాథరెడ్డి సమక్షాన అరుంధతి వాడ సంబంధించి పెద్ద మనుషులు కి 12 లక్షల రూపాయలు ప్లాట్లు కొనుగోలుదారులు ఇవ్వడం..!!

●లబోదిబోమంటూ, నోరు కొట్టుకుంటున్న కొనుగోలుదారులు...!! రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్.. నకలు.. కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ తో రిపోర్టర్లు సమావేశంలో చూపించి వారి ఆవేదనను వ్యక్తపరిచారు..!!

●కొనుగోలుదారులు వారు కొన్న ప్లాట్లు లోకి పోతే అరుంధతి వాడవాళ్ళు నోటితో చెప్పలేని బూతులు తిడుతూ ఎస్ టి. ఎస్ ఈ కేస్ పెడతాము.. అని బెదిరిస్తున్నారు, అంటూ చెప్పుకొచ్చారు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్



**డిసెంబర్ 28 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలంలో అరుంధతి వాడ ప్రక్కన అగ్రకులస్తులు దాదాపుగా 90 సంవత్సరాలు పైబడి భూములు కొనడం జరిగినది.. ఆ భూముల్ని గాది రెడ్డి వెంకట్రామయ్య ద్వారా సోడిశెట్టి శేషయ్య9/11/1932 డిఓసి నెంబర్1835-1932 గా 7/1 లో 1. 49 సెంట్లు7/2 లో1. 04 సెంట్లు7-3 లో2. 87 సెంట్లు కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు27/12/1932 సంవత్సరంలో కోడూరు లచ్చిగాడు, కోడూరు ధర్మడు, కోడూరు వెంకట గాడు ద్వారా29-33 గా సోడిశెట్టి శేషయ్య7-3 లో0. 61 సెంటు రిజిస్టర్ చేసుకున్నారు 4/1/1933 సంవత్సరమున సోడిశెట్టి శేషయ్య, కోడూరు పోలిగాడు ద్వారా7-3 లో0. 50 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు డాక్యుమెంట్ నెంబర్30-33 చేసుకున్నారు.. కోడూరు పోలిగాడు మరియు వెంకట గాడు, లచ్చిగాడు ద్వారా సోడిశెట్టి శేషయ్య7-5 సర్వే నెంబర్లు0. 58 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు డాక్యుమెంట్ నెంబర్2288/1940 గా 5/12/1940 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు దాదాపుగా 80 సంవత్సరాలు అయినది అయినను కోడూరు భాస్కర మరియు అతని అనుచరులు కోడూరు రోసిగాడు మా తాత అతను 1917లో 1-75 సెంట్లు13%ం౨% నెంబర్ లో కొన్నాడు కానీ మా తాత అమ్మ లేదు అని అరుంధతివాడ రాజశేఖర్ అంటున్నాడు... అంటూ బత్యాల భవన్లో విలేకరుల సమావేశంలో దాదాపుగా స్థలాలు కొన్న 120 పైబడి కొనుగోలుదారులు మరియు తులసి మేడం విలేకరుల సమావేశంలో అన్ని డాక్యుమెంట్లతో కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్లతో విలేకరుల సమావేశంలో పేపర్లను చూపిస్తూ వివరంగా చెప్పుకొచ్చారు... అది అలా ఉండగా కొంతమంది పెద్ద మనుషులుగా వ్యవహరించి దాదాపుగా 12 లక్షల రూపాయలు ప్లాట్లు కొన్న వాళ్ళ వద్ద వసూలు చేసుకుని మేము మా అరుంధతి వాడవాళ్ళకు. మా కుటుంబం వాళ్లకు. మేము చెప్పుకుంటాం అంటూ ఇక్కడ ప్లాట్లు కొన్న మీ జోలికి మా అరుంధతి వారి కుటుంబీకులు గానీ మా వారు గాని మీ జోలి రారు అంటూ రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో సీఐ విశ్వనాథరెడ్డి సమక్షాన డబ్బులు తీసుకున్నారు అంటూ వీరు చెప్పుకొచ్చారు... పోలీసులు యొక్క ప్రొడక్షన్ తోనే మేము కొన్న ప్లాటిలోకి పోతే కత్తులుతోను, కట్టెలతోనూ మాపైన కొట్టడానికి వస్తున్నారు.. నోట్ తో చెప్పలేని బూతులు మాట్లాడుతున్నారు.. మాకు తగు న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని ఎస్పీ గారిని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులను కోరుతున్నాము అంటూ ప్రాధేయపడుతూ చెప్పుకొచ్చారు..

# శ్రీ కృష్ణావతారంగా భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రాద్రి రామయ్య.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 28 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దివ్య క్షేత్రం భద్రాద్రిలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి, దశావతార మహోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీరామచంద్రమూర్తి శ్రీకృష్ణ పరమాత్మగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనం దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుం అంటూ భక్తులు పెద్ద ఎత్తున శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకున్నారు.

హరే రామ హరే రామ రామ రామహరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ భక్తులు స్వామివారిని ప్రార్థించారు.

స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు దేవస్థానం వారు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు దేవస్థానం నుండి ఖర్చులు అధికంగా అయితాయి. ఆదాయం



అంతంత మాత్రం గానే ఉంటుంది. ఈ విషయం గమనించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ దామోదర్ రావు ఉత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధను పెట్టి ఈ ఉత్సవాలకుఆర్థిక సహకారం దేవస్థానంవారికి అందే విధంగా రామాలయం ఈవో పథకం రూపొందించుకుని స్థానిక ప్రముఖులను, దాతలను ఒప్పించి సఫలీకృతం అయ్యారు. ఇందుకు దేవాదాయ శాఖ మరియు జిల్లా అధికారులు, భక్తులు కార్యనిర్వాహణాధికారిని అభినందిస్తున్నారు. ఈ ఉత్సవాల పట్ల జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఏ ఎస్ పి, స్థానిక వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని ప్రభుత్వ సంస్థలు తమ వంతు సహకారం అందిస్తూ ఈ ఉత్సవాలు జయప్రదం చేయడానికి కృషి చేస్తున్నారు. స్వామివారి ఉత్సవాలలో స్థానికుల సహాయ సహకారాలు తీసుకుంటూ ఉత్సవాలను జయప్రదంగా చేస్తున్నందుకు స్థానిక ప్రజలు భక్తులు రామాలయం ఈవోను మెచ్చుకుంటున్నారు.

# ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ అమల్లో తెచ్చింది

●పసునూరి వినయ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి, బోనకల్

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 28:**

మండలంలోని మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు నేటి నుండి వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చింది. గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో



ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు. వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు. అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది. ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది. కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు.

# బిఆర్ఎస్ ను విడి కాంగ్రెస్ లో చేరిన హన్మాపూర్ సర్పంచ్ ను సన్మాన కార్యక్రమం నిర్వహించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కృష్ణ ను రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారికి పార్టీ లో చేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. హన్మాపూర్ గ్రామా అభివృద్ధి కి కృషి చేస్తా అని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమం మల్లేష్ దేవేందర్ వార్డ్ మెంబర్లు నాయకులు తదితరులు పాల్గున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి





●వలిగొండ నుండి కాటేపల్లి రోడ్డు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి కుంభం అనిల్ కుమార్..

●నూతన సర్పంచ్లను ఘనంగా సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వలిగొండ రాజీవ్ గాంధీ చౌరస్తా%శ్రీశీ% మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ
దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, విలువలు సమాజానికి మార్గదర్శకం. ప్రతి కార్యకర్త కూడా ఈ ఆలోచనలను ప్రజల్లో వ్యాప్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని కోరారు
మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వలిగొండ మండలం బోనగిరి మండలం నూతనంగా గెలిచిన సర్పంచుల సన్మాన సభలో పాల్గొని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతనసర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ చైర్మన్ ముఖ్య భీమ్ నాయక్, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉపసర్పంచ్ ముల్ల మాధవి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్, బర్రెజాంగిర్, సత్తిరెడ్డి ఫోటోల శ్యామ్ గౌడ్ పింగళ్రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, గరిసె రవి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు సమర్ధవంతంగా దాడి.

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి
జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు సమర్థవంతంగా దాడి చేసి 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు
ఈరోజు అనగా ది 29/12/2025 ఉదయం సుమారు 11.00 గంటలకు జీలుగుమిల్లి ఎస్ఐ గారు తమ సిబ్బందితో కలసి జంగారెడ్డిగూడెం - అశ్వరావుపేట జాతీయ రహదారి NH -516D పై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక మోటారు సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు అనుమానం కలిగి వారిని నిలిపివేసి మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా మోటార్ సైకిల్ సీటు లోపల గంజాయి దాచినట్లు గుర్తించారు
పట్టుబడిన నిందితులు
1) రాజ్ పుత్ కమల్ సింగ్ (67స")-ఏల్చిపూరు గ్రామం కామారెడ్డి జిల్లా తెలంగాణ
2) ఆకుల వంశీకృష్ణ (29స")-గొట్టిముక్కల గ్రామం దోమకొండ మండలం కామారెడ్డి జిల్లా తెలంగాణ.



విచారణలో వారు ఒడిస్సా బోర్డర్ పరిసర ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి కామారెడ్డి వైపు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడయింది తూకం వేగా మొత్తం 10.750 కిలోల గంజాయి ఉండగా ప్యాకింగ్ అనంతరం 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (TG 17A1355) రెండు మొబైల్ ఫోన్లు నిందితులపై NDPS యాక్ట్-1985 ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు ఎం వెంకటేశ్వరరావు పోలవరం ఎస్ డి పి ఓ, బి వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సిఐ వి క్రాంతి కుమార్ ఎస్సై మరియు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఇలాంటి చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర వి ద్యా సదస్సు - రాష్ట్ర కమిటీ విస్తృత మొదటిరోజు సమావేశాలు జయప్రదం

**జనసముద్యం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 28,**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో జనగాం పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర విద్యా సదస్సు - రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలకు టీఎస్ ఎర్రుపాలెం, మధిర మండల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఈ సమావేశాలకు జిల్లా కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, షేక్ నాగూర్ వలి, ఎర్రుపాలెం మధిర మండల అధ్యక్ష-కార్యదర్శులు నంద్రు వెంకటేశ్వరరావు, నాగరాజు, వీరయ్య గారి ఆధ్వర్యంలో ప్రతినిధులు జనగాం కు బయలుదేరి వెళ్లారు.

ఈ రాష్ట్ర విద్యా సదస్సు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావరవి గారు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జనగాం శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు అలుగుపల్లి నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్, ఉపాధ్యక్షులు చావ దుర్గ భవాని జంజయ్య చేసి చైర్మన్ మారం జగదీష్ ఏలూరు శ్రీనివాస్ తదితరులు హాజరై సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సదస్సులో విద్యారంగంపై, ముఖ్యంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా విధానాల లోపాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి అనేక కీలక తీర్మానాలను ఆమోదించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రతినిధులు మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సీతక్క గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పునర నిర్మాణంలో ప్రధాన భూమిక టీఎస్ యుటిఎఫ్ పోషించాలని పోషించాలని ఆమె కోరారు.

విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన ఈ రాష్ట్ర విద్యా సదస్సు భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల బాధ్యులు మండల ఉపాధ్యక్షులు నీలం సైదారావు డివి శ్రీనివాస్ రామకృష్ణ రాంబాబు ఖాదర్ మధిర మండల బాధ్యులు హాజరయ్యారు



## అమ్మ కేవలం నటిస్తోంది..
# సరేనా?

పరిశ్రమ ఏదైనా పని విషయంలో ఒత్తిడి చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని అంటోంది బాలీవుడ్ నాయిక కియారా అద్వాణీ. ఈ మధ్య కాలంలో యాక్షన్ కథల్లో మెరుస్తూ అలరిస్తున్న కథానాయికీమె. ఈ ఏడాది 'వార్ 2', 'గేమ్‌ఛేంజర్' సినిమాలతో తెరపై సందడి చేసిందీ భామ. ప్రస్తుతం తల్లిగా మాతృత్వపు దశను ఆస్వాదిస్తూనే.. మరోవైపు రాబోయే ప్రాజెక్టుల కోసం రంగం సిద్ధం చేసుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కియారా.. సినీరంగం, తన మాతృత్వపు ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"తల్లి అయ్యాక నా శరీరాన్ని, అందాన్ని చూసే విధానం పూర్తిగా మారిపోయింది. ఇటీవలే విడుదలైన 'వార్ 2'లోని బికినీ షాట్ కోసం చాలా కష్టపడ్డాను. కానీ డెలివరీ అయ్యాక నా శరీరంలో ఏదో తేడా కనిపించింది. మొదట్లో ఉన్నట్లు మళ్లీ ఉండగలనా అనుకున్నా. కానీ ఇక్కడ అందమైన ముఖం, శరీరం ఉండడం ముఖ్యం కాదు. 'నువ్వు ఒక మనిషిని సృష్టించావు' అని నా శరీరాన్ని చూసి గర్వపడ్డాను. ఇప్పుడు నేను చూడ్డానికి ఎలా ఉన్నా.. నన్ను నేను గౌరవించుకుంటాను. నాకు మాతృత్వం నేర్పిన పాఠాలు ఇవి".

### వీళ్లకు మాత్రమే ఆ విషయం తెలుసు

"ఇటీవలే 'టాక్సిక్' సినిమా నుంచి విడుదలైన నా ఫస్ట్‌లుక్‌కు మంచి ఆదరణ లభించింది. ఇందులో నదియాగా కనువిందు చేయనున్నా. నా నుంచి మానసికంగా, భావోద్వేగపరంగా ఎక్కువ డిమాండ్ చేసిన పాత్ర ఇది. ఎన్నో నెలల తరబడి ఈ సినిమా కోసం కష్టపడ్డాను. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో దర్శకనిర్మాతలకు మాత్రమే నేను గర్భం దాల్చిన విషయం తెలుసు. ఆ సమయంలో కూడా సవాలుతో కూడిన సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొన్నా. కడుపులో ఉన్న నా బిడ్డకు భరోసా ఇవ్వడానికి షూటింగ్ గ్యాప్‌లో వానిటీ వాన్‌లోకి వెళ్లి పొట్టపై సున్నితంగా నిమురుతూ 'అమ్మ కేవలం నటిస్తోంది.. సరేనా? ఇదంతా నిజం కాదు' అని చెప్పేదాన్ని".

### వేగాన్ని తగ్గించాలనుకుంటున్నా

"ప్రస్తుతం నా వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్పథాల్లో చాలా మార్పులు వచ్చాయి. వరుసగా ప్రాజెక్టుల కోసం పరుగులు పెట్టడం, ప్రతి ప్రచార కార్యక్రమంలోనూ పాల్గొనడం కంటే.. ఇప్పుడు నా ఉనికి, స్పష్టతకే ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నా. నాకు కొన్ని లక్ష్యాలు, ఆలోచనలు ఉన్నాయి. వాటికి అనుగుణంగా లేని అనవసరమైన ప్రదర్శనలు, సామాజిక బాధ్యతల నుంచి దూరంగా ఉండాలనుకుంటున్నా. వృత్తిలో వేగాన్ని తగ్గించి మరింత అర్థవంతమైన ప్రాజెక్టులపై దృష్టి పెట్టి ఉత్తమమైన చిత్రాల్ని ప్రేక్షకులకు అందించాలని కోరుకుంటున్నా".



## గాయమే మీకో పతకం

భారత్ మాతా కీ జై.. అంటూ యుద్ధ భూమిలోకి అడుగుపెట్టారు బాలీవుడ్ అగ్రహీరో సల్మాన్ ఖాన్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. శనివారం సల్మాన్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో ప్రత్యర్థుల వైపు దూసుకెళ్తున్న భారత ఆర్మీ అధికారిగా కనిపిస్తూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నారు సల్మాన్. "చావుకి భయపడడం ఎందుకు? అది అనివార్యం', 'సైనికులారా గుర్తుంచుకోండి.. మీకు గాయమైతే దాన్ని పతకంలా భావించండి. మృత్యువు ఎదురైతే వందనం చేసి 'ఈరోజు కాదు.. బహుశా మరోసారి' అని చెప్పండి" అంటూ ఆఖర్లో ఆయన చెప్పిన సంభాషణలు సినీప్రియుల దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. 2020లో గల్వాన్ లోయలో జరిగిన యుద్ధం నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. ఈ వార్ డ్రామా వచ్చే ఏడాది ఏప్రిల్ 17న రానుంది.

## రజనీకాంత్‌తో ప్రేమకథా చిత్రం : సుధా కొంగర

'గురు', 'ఆకాశం నీ హద్దురా' సినిమాలతో ప్రేక్షకులకు మెప్పించిన దర్శకురాలు సుధా కొంగర . ఆమె దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'పరాశక్తి'. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. రజనీకాంత్‌తో ప్రేమకథా చిత్రాన్ని తెరకెక్కించాలన్నది తన డ్రీమ్ అన్నారు. "నాకు లవ్‌స్టోరీలంటే చాలా ఇష్టం. పూర్తిస్థాయి ప్రేమకథను తెరకెక్కించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. అది రజనీకాంత్ సర్ చేస్తే బాగుంటుంది. ఇప్పటికే నా వద్ద కథ ఉంది. దాన్ని డెవలప్ చేయాలి. నేను అలసిపోయా అందుకే త్వరగానే రిటైర్ కావాలనుకుంటున్నా" అని పేర్కొన్నారు. పొలిటికల్ పీరియాడికల్ డ్రామాగా రూపొందిన 'పరాశక్తి'లో శివ కార్తికేయన్ హీరో. శ్రీలీల హీరోయిన్. రవి మోహన్, అథర్వ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా 2026 జనవరి 10న విడుదల కానుంది.



## అందుకే సినిమాలు వదిలేస్తున్నా
# రిటైర్‌మెంట్ ప్రకటించిన విజయ్

రాజకీయాల్లో బిజీగా ఉన్న కోలీవుడ్ నటుడు విజయ్ సినిమాలకు దూరం కాబోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నటిస్తున్న 'జన నాయగన్' ఆయన ఆఖరి చిత్రమని చర్చ సాగిన సంగతి తెలిసిందే. ఇదే తన చివరి సినిమా అని స్వయంగా విజయ్ ప్రకటించారు. కౌలాలంపూర్‌లో నిర్వహించిన ఈ మూవీ ఆడియో లాంచ్ వేడుకలో అభిమానుల సమక్షంలో రిటైర్‌మెంట్ ప్రకటించారు. "నా కోసం ఎంతోమంది అభిమానులు, ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసేవారు. ఇంతకాలం నన్ను సపోర్ట్ చేసిన వారి కోసం మరో 30 ఏళ్లు నేను నిలబడతా. ఈ అభిమానులకు సేవ చేయడం కోసమే నేను సినిమాలకు స్వస్తి పలుకుతున్నా" అని పేర్కొన్నారు.



### అభిమానులు రాజ భవనం ఇచ్చారు..

తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. "తొలి నుంచీ నేనెన్నో విమర్శలు ఎదుర్కొన్నా. అభిమానులు మాత్రం నన్ను ప్రోత్సహించేవారు. 33 ఏళ్లుగా నాకు సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. ఒక చిన్న ఇల్లు అయినా నిర్మించుకోవాలన్న ఆశతో ఇండస్ట్రీలోకి వచ్చా. కానీ, మీరు (అభిమానులు) రాజ భవనం ఇచ్చారు. ఇంతగా నన్ను ఆదరించిన వారికి ఇప్పుడు నేను సపోర్ట్‌గా ఉండాలనుకుంటున్నా" అని అన్నారు.

### టీమ్‌పై ప్రశంసలు..

'జన నాయగన్' మూవీ టీమ్‌ను ఈ సందర్భంగా విజయ్ కొనియాడారు. "సంగీత దర్శకుడు అనిరుధ్ ఎప్పుడు కావాలంటే అప్పుడు సాంగ్స్, బీజీఎం (నేపథ్య సంగీతం) ఇస్తుంటారు. అందుకే ఆయన్ను 'మ్యూజికల్ డిపార్ట్‌మెంటల్ స్టోర్' అని పిలుస్తుంటా. హెచ్.వినోద్ సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడు. గతంలోనే మేం కలిసి వర్క్ చేయాల్సి ఉన్నా సాధ్యపడలేదు. ఈ చిత్రంతో మా కాంబినేషన్ సెట్ అయింది. ఈ సినిమాలో మమితా బైజు పాత్ర అందరికీ గుర్తుండిపోతుంది. సాధారణంగా హీరో-హీరోయిన్ కాంబినేషన్‌కు క్రేజ్ ఉంటుంది. నా విషయంలో మాత్రం హీరోయిన్ స్థానంలో ప్రకాశ్‌రాజ్ ఉంటారు (నవ్వుతూ). 'ఘిల్లి' (2004) నుంచి మా ప్రయాణం కొనసాగుతోంది" అని పేర్కొన్నారు.

### ఒక్క శత్రువైనా ఉండాలి..

"జీవితంలో విజయం సాధించాలనుకుంటే.. నీకెప్పుడూ మంచి స్నేహితులే ఉండాల్సిన అవసరం లేదు. ఒక బలమైన శత్రువు ఉండాలి. నీ శత్రువు ఎంత బలంగా ఉంటే నువ్వు అంత స్ట్రాంగ్‌గా ఉంటావ్. నువ్వు చేసేది చిన్న సాయమైనా భవిష్యత్తులో అది ఉపయోగపడుతుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టొద్దు.. బాధ పెట్టొద్దు" అని అభిమానులకు సూచించారు. 'జన నాయగన్' సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.



## డ్రీమ్ థియేటర్‌లో సీతాకోకచిలుక

'ఓజీ' సినిమాలో పవన్‌కల్యాణ్ సరసన నటించి ఇటీవలే తెరపై సందడి చేసింది కథానాయిక ప్రియాంక మోహన్. ఆమె '666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కన్నడ అగ్రహీరో శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. 'సప్తసాగరాలు దాటి' ఫేమ్ హేమంత్ ఎం రావు దర్శకత్వం వహిస్తున్నారు. డాలీ ధనుంజయ కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ప్రియాంక ఫస్ట్‌లుక్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "గందరగోళ పరిస్థితుల మధ్య ఎగురుతున్న సీతాకోకచిలుకను పరిచయం చేస్తున్నామ"నే వ్యాఖ్యను జోడించింది. ఈ పోస్టర్‌లో రెట్రో లుక్‌లో కనిపిస్తూ సినీప్రియుల్ని ఆకట్టుకుంటోంది ప్రియాంక. 1970 నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనున్నట్లు తెలుస్తోంది. వైశాక్ గౌడ నిర్మిస్తున్నారు.

## మేం అక్కడ నటిస్తున్నా.. వాళ్లు కన్నడ చిత్రాల్లో నటించట్లేదు: సుదీప్



కన్నడ నటుడు సుదీప్ హీరోగా తెరకెక్కిన కొత్త సినిమా 'మార్క్'. క్రిస్మస్ సందర్భంగా ఈ నెల 25న విడుదలైంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కన్నడ నటులు పర భాషా చిత్రాల్లో అతిథి పాత్రలు పోషిస్తున్నారని, ఇతర పరిశ్రమల వారు మాత్రం కన్నడ సినిమాల్లో అలాంటి రోల్స్ ప్లే చేసేందుకు ఆసక్తి చూపించడంలేదని అన్నారు. తాను వ్యక్తిగతంగా కొందరు యాక్టర్స్‌ను అడిగినా వాళ్లు నటించలేదని తెలిపారు. శివ రాజ్‌కుమార్‌లాంటి సీనియర్ హీరో రజనీకాంత్ 'జైలర్'లో నటించారని గుర్తుచేశారు.

"ఆయా హీరోలతో ఉన్న స్నేహభావంతో నేను వేరే చిత్ర పరిశ్రమల్లోనూ వర్క్ చేశా. సల్మాన్‌ఖాన్ విజ్ఞప్తి మేరకు 'దబాంగ్ 3'లో నటించా. దానికి నేను పారితోషికం తీసుకోలేదు. విజయ్ కోసం 'పులి'లో యాక్ట్ చేశా. స్క్రిప్ట్ బాగా నచ్చడంతో 'ఈగ'లో నటించా" అని పేర్కొన్నారు.